




## సొంత గడ్డపైనే తుదిశ్వాస..
## మహారాష్ట్రలో ఘోర విమాన ప్రమాదం..
# డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం





మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక నేత, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఈ రోజు బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు. ఆయనతో పాటు విమానంలో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు కూడా మృతి చెందినట్లు అధికారిక వర్గాలు ధృవీకరించాయి. సొంత నియోజకవర్గం బారామతిలో పర్యటనకు వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదం జరగడం నిజంగా షాకింగ్ పరిణామం. జనవరి 28, 2026 (బుధవారం) మహారాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోనుంది. అసలు ఈ ప్రమాదం ఎలా జరిగింది? ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఎందుకు విఫలమైంది?

తాజా రిపోర్ట్స్ ప్రకారం, అజిత్ పవార్ ప్రయాణిస్తున్న ప్రైవేట్ చార్టర్డ్ విమానం ముంబై నుండి బారామతికి బయలుదేరింది. విమానం బారామతి ఎయిర్‌పోర్ట్ సమీపానికి చేరుకోగానే ప్రమాదం జరిగింది.

ప్రాథమిక విచారణ మరియు ఏవియేషన్ నిపుణుల విశ్లేషణ ప్రకారం, అజిత్ పవార్ ప్లేన్ క్రా అజిత్ పవార్ ప్లేన్ క్రాష్ లోపాలు లేదా తప్పులు కారణమై ఉండవచ్చని అనుమానిస్తున్నారు:

1. ల్యాండింగ్ అలైన్‌మెంట్ లోపం: విమానం రన్-వే మధ్యలో కాకుండా, పక్కకు ల్యాండ్ అయ్యింది. పైలట్ రన్-వే దిశను సరిగ్గా అంచనా వేయలేకపోయారా? లేక చివరి నిమిషంలో విమానం అదుపు తప్పిందా? అనేది మొదటి ప్రశ్న. రన్-వే మిస్ అవ్వడమే ఈ ఘోర ప్రమాదానికి నాంది పలికింది.
2. ఎత్తు మరియు వేగం అంచనా: సాధారణంగా ల్యాండింగ్ సమయంలో విమానం వేగం మరియు ఎత్తు చాలా ఖచ్చితంగా ఉండాలి. బారామతిలో ల్యాండ్ అవుతున్నప్పుడు విమానం ఉండాల్సిన ఎత్తు కంటే తక్కువకు వచ్చిందా? లేదా వేగం కంట్రోల్ కాలేదా? అనే అనుమానాలు ఉన్నాయి. దీనివల్ల విమానం నేలకూలిన వేగానికి మంటలు చెలరేగాయి.
3. సాంకేతిక వైఫల్యం: పైలట్ చివరి నిమిషంలో "Technical Glitch" గురించి రిపోర్ట్ చేసినట్లు సమాచారం. అయితే, ఆ లోపం హైడ్రాలిక్ సిస్టమ్ లోనా లేక ఇంజిన్ లోనా అనేది తెలియాల్సి ఉంది. టేకాఫ్ కు ముందే చిన్న లోపాలు ఉన్నా వాటిని గమనించకపోవడం కూడా ఒక పెద్ద తప్పుగా మారుతుంది.

అజిత్ పవార్ ప్లేన్ క్రాష్ దృశ్యాలు చూసిన స్థానికులు భయంతో వణికిపోయారు. ఫైర్ ఇంజన్లు వచ్చేలోపే విమానం పూర్తిగా కాలి బూడిదయ్యింది.

మృతుల వివరాలు

ఈ ప్రమాదంలో మొత్తం నలుగురు (4) మరణించినట్లు ప్రాథమిక సమాచారం:
మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్
విమానాన్ని నడిపిన సీనియర్ పైలట్.
సహాయ పైలట్.
అజిత్ పవార్ వెంట ఉన్న వ్యక్తిగత సహాయకుడు.

పోలీసులు ఘటనా స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. మృతదేహాలను గుర్తించడానికి ఫోరెన్సిక్ నిపుణులను రప్పించారు.

అజిత్ పవర్ ప్లేన్ క్రాష్: రాజకీయ ప్రముఖుల సంతాపం

అజిత్ పవార్ మరణ వార్త తెలియగానే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మరియు మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ షిండే తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

"అజిత్ పవార్ మరణం చాలా బాధాకరం. మహారాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిది" అని ట్వీట్ చేశారు.
-మోడీ

ఎన్సీపీ అధినేత, అజిత్ పవార్ బాబాయ్ శరద్ పవార్ ఈ వార్తతో షాక్ కు గురయ్యారు. కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.
- శరద్ పవార్

"నేను ఒక మంచి మిత్రుడు మరియు సమర్థవంతమైన సహచరుడిని కోల్పోయాను" అని పేర్కొన్నారు.
దేవందర్ ఫడ్నవీస్

ఎన్సీపీ శ్రేణుల్లో విషాదం

అజిత్ పవార్ ప్లేన్ క్రాష్ వార్త దావానలంలా వ్యాపించడంతో, బారామతిలో వేలాదిగా కార్యకర్తలు ఎయిర్‌పోర్ట్ మరియు ఆసుపత్రి వద్దకు చేరుకుంటున్నారు. "దాదా" అని ఆప్యాయంగా పిలుచుకునే తమ నాయకుడు ఇక లేరన్న నిజాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. బారామతిలో అజిత్ పవార్ కు ఉన్న ప్రజాదరణ సామాన్యమైనది కాదు. ఆయన అక్కడి ప్రజలకు కేవలం నాయకుడు మాత్రమే కాదు, ఇంటి పెద్ద దిక్కు లాంటివారు.

ప్రమాదానికి కారణం ఏంటి?

అజిత్ పవార్ ప్లేన్ క్రాష్ పై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది.

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ అధికారుల బృందం ఘటనా స్థలానికి చేరుకుంటోంది.

విమానంలోని 'బ్లాక్ బాక్స్' దొరికితేనే, ఆ చివరి నిమిషాల్లో పైలట్ మరియు ఏటీసీ మధ్య ఏం సంభాషణ జరిగిందో తెలుస్తుంది.

వేదర్ రిపోర్ట్: ప్రమాద సమయంలో బారామతిలో వాతావరణం ఎలా ఉందనే కోణంలో కూడా విచారణ జరుగుతోంది.



అజిత్ పవార్ రాజకీయ ప్రస్థానం

అజిత్ పవార్ మహారాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనం. ఆయన దూకుడు స్వభావం, పనితీరు ఆయనకు ఎంతో మంది అభిమానులను సంపాదించిపెట్టింది. జలవనరుల శాఖ మంత్రిగా, ఆర్థిక మంత్రిగా, మరియు ఉప ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. అజిత్ పవార్ ప్లేన్ క్రాష్‌తో ఆయన రాజకీయ ప్రస్థానం అర్ధాంతరంగా ముగిసింది. రానున్న రోజుల్లో మహారాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. మహాయుతి కూటమికి ఇది తీరని లోటు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాధవరావు సింధియా, గంటి మోహనచంద్ర బాలయోగి వంటి దిగ్గజ నేతలు కూడా ఇలాంటి విమాన ప్రమాదాల్లోనే ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. ఇప్పుడు ఆ జాబితాలో అజిత్ పవర్ ప్లేన్ క్రాష్ కూడా చేరడం దురదృష్టకరం. సాంకేతికత ఎంత పెరిగినా, విధికి ఎవరూ అతీతులు కారు అని ఈ ఘటన మరోసారి నిరూపించింది. అజిత్ పవార్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ కష్టాన్ని తట్టుకునే శక్తిని ఇవ్వాలని కోరుకుందాం.

### ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

మహారాష్ట్రలో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. బారామతి వద్ద ల్యాండ్ అవుతున్న సమయంలో విమానం కుప్పకూలగా, అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ విషాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో ప్రధాని మోదీ, అమిత్ షా ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలు, పరిస్థితులపై ఆరా తీశారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ భావోద్వేగ ట్వీట్ చేశారు. అజిత్ పవార్ ప్రజల నాయకుడిగా, గ్రాస్‌రూట్ స్థాయి వరకు బలమైన అనుబంధం కలిగిన వ్యక్తిగా పేరొందారని ప్రధాని గుర్తు చేశారు. మహారాష్ట్ర ప్రజల సేవలో అహర్నిశలు శ్రమించిన కష్టజీవిగా ఆయనకు విశేష గౌరవం ఉందని పేర్కొన్నారు. పాలనా వ్యవహారాలపై ఆయనకు ఉన్న అవగాహన, పేదలు.. అణగారిన వర్గాలను శక్తివంతం చేయాలన్న తపన విశేషమని మోదీ ట్వీట్‌లో తెలిపారు. అజిత్ పవార్ అకస్మాత్తుగా కన్నుమూయడం అత్యంత షాక్‌కు గురిచేసిందని, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన సానుభూతిని తెలియజేశారు.

అజిత్ పవార్ మృతిపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్(66) విమాన ప్రమాదంలో దుర్మరణం చెందడం దేశ రాజకీయాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బుధవారం ఉదయం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో అజిత్ పవార్ సహా మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.

అజిత్ పవార్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం..

'ఈరోజు ఉదయం విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ హఠాత్తుగా మరణించడం నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. తీవ్ర బాధకు గురిచేసింది. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అనుచరులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను' అని సీఎం చంద్రబాబు అందులో పేర్కొన్నారు.

అజిత్ పవార్ మృతిపై కేబినెట్ సంతాపం..

విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతిపై ఏపీ కేబినెట్ సంతాపం వ్యక్తం చేసింది. మంత్రి మండలి సమావేశం ప్రారంభ సమయంలో అజిత్ పవార్ విమాన ప్రమాద ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. అజిత్ పవార్‌తో తనకు ఉన్న పరిచయాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. ముంబై నుంచి బారామతి వెళ్తుండగా జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణంతో దిగ్భ్రాంతికి లోనయ్యానని తెలిపారు. మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ మృతి తీరని లోటని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

అజిత్ పవార్ మృతిపై పవన్ కల్యాణ్ సంతాపం..

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధ్యక్షుడు, ఎన్డీఏ కూటమి నాయకులైన అజిత్ దాదా పవార్ ఈరోజు జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించారనే విషాద వార్త విని తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన చేసిన అంకితభావంతో కూడిన ప్రజాసేవ, మహారాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అందించిన అపారమైన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రజల పట్ల అజిత్ పవార్‌కున్న నిరంతర నిబద్ధతను గౌరవంతో స్మరించుకుంటారని తెలిపారు. ఆయన మరణం పట్ల నేను ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఈ తీవ్ర దు:ఖ సమయంలో అజిత్ పవార్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

అజిత్ పవార్ మృతిపై పీవీఎన్ మాధవ్ విచారం..

అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతి చెందడంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హృదయ విదారక ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. మృతుల కుటుంబాలకు భగవంతుడు ధైర్యం చేకూర్చాలని ఆకాంక్షించారు.

అజిత్ పవార్ మృతికి రామ్మోహన్ సంతాపం..

అజిత్ పవార్ మృతికి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం చెందడం అత్యంత విషాదకరమని తెలిపారు. ఈ ఘటనతో ఆయన కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు, అలాగే ఈ నష్టంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజాజీవితంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలవాలని, ఈ కలిన సమయంలో శోకతప్తులైన కుటుంబానికి, అభిమానులకు ధైర్యం, బలం కలగాలని రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు.


రాజకీయాల్లో కీలక నేత పవార్..

మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ అత్యంత ప్రభావవంతమైన నేత. అనేక పర్యాయాలు ఉప ముఖ్యమంత్రిగా, మంత్రిగా పనిచేశారు.



## 4 లక్షలకు చేరకున్న వెండి

బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. పరుగు ఆపకుండా ముందుకు సాగుతున్నాయి. బంగారం ధర పది గ్రాములకు రూ.3,220 మేర పెరిగింది. వెండి కిలోకు రూ.10 వేల మేర పెరిగింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. ఈ రోజు (జనవరి 28న) ఉదయం 11:00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,65,170కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,950 మేర పెరిగి రూ. 1,51,400కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,65,300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,51,550కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా జోరు చూపిస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే కిలోకు పది వేల రూపాయల మేర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.4,00,000కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.3.8 లక్షలుగా ఉంది.



## గాఫ్ ఔట్

ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ ఫేవరేట్లలో ఒకరైన అమెరికా అమ్మాయి కోకో గాఫ్‌నకు క్వార్టర్స్‌లో ఎదురుదెబ్బ తగిలింది. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో ఈ మూడో సీడ్.. 1-6, 2-6తో ఎలీనా స్విటోలినా (ఉక్రెయిన్) చేతిలో చిత్తుగా ఓడింది. ఇరువురి మధ్య రాడ్‌లీవర్ ఎరీనాలో జరిగిన క్వార్టర్స్ పోరులో వరుస సెట్లలో ఓడిన గాఫ్.. 12వ సీడ్ ఉక్రెయిన్ ప్లేయర్‌కు కనీస పోటీని కూడా ఇవ్వలేక చతికిలపడింది. ప్రత్యర్థి సర్వీసులను కాచుకోవడంలో విఫలమవడమే గాక ఐదు డబుల్ ఫాల్ట్స్‌తో ఆమె నిష్క్రమించక తప్పలేదు. గాఫ్ స్వయంకృతాపరాధాలను అవకాశంగా మలుచుకున్న స్విటోలినా.. 59 నిమిషాల్లోనే ప్రత్యర్థికి చెక్ పెట్టి తన కెరీర్‌లో తొలిసారి ఆస్ట్రేలియా ఓపెన్ సెమీస్‌కు అర్హత సాధించింది. సెమీస్‌లో ఆమె.. ఒకటో సీడ్ అరీనా సబలెంకాతో తలపడనుంది. మరో పోరులో సబలెంకా.. 6-3, 6-0తో అమెరికా యువ సంచలనం ఇవా జోవిచ్‌ను ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ కార్లోస్ అల్కరాజ్ (స్పెయిన్).. 7-5, 6-2, 6-1తో అలెక్స్ డి మినార్ (ఆస్ట్రేలియా)ను వరుస సెట్లలో మట్టికరిపించి సెమీస్‌కు చేరుకున్నాడు. మూడో సీడ్ జ్వెరెవ్ (జర్మనీ).. 6-3, 6-7 (5/7), 6-1, 7-6 (7/3)తో లర్నర్ టైన్ (అమెరికా)ను ఓడించాడు. అల్కరాజ్, జ్వెరెవ్ మధ్య సెమీస్ మ్యాచ్ జరగనుంది.



## ప్లేఆఫ్స్‌లోకి గుజరాత్

మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)లో మరో పోరు అభిమానులను అలరించింది. చివరి బంతి వరకు ఫ్యాన్స్‌ను మునివేళ్లపై నిలబెడుతూ సాగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గుజరాత్ జెయింట్స్‌దే పైచేయి అయ్యింది. మంగళవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ 3 పరుగుల తేడాతో ఢిల్లీపై అద్భుత విజయం సాధించింది. తద్వారా ప్లేఆఫ్స్‌లోకి ప్రవేశించింది. మరోవైపు గెలిస్తే గానీ నిలువలేని పరిస్థితుల్లో ఢిల్లీ..మరోమారు గుజరాత్‌కు తలవంచింది. 175 పరుగుల లక్ష్యఛేదన కోసం బరిలోకి దిగిన ఢిల్లీ 8 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. ఆఖరి ఓవర్‌లో విజయానికి 9 పరుగులు అవసరమైన దశలో బౌలింగ్‌కు దిగిన సోఫీ డివైన్(4/37).. అద్భుతం చేసింది. చివరి మూడు బంతుల్లో అప్పటికే క్రీజులో కుదురుకుని జోరుమీదున్న స్నేహ్‌రానా(29)తో పాటు నిఖిప్రసాద్(47)ను ఔట్ చేసి గుజరాత్‌ను గెలుపు సంబురాల్లో నిలిపింది. రాజేశ్వరి గైక్వాడ్ (3/20) ఆకట్టుకుంది. తొలుత బేత్ మూనీ (58), అనుశ్కశర్మ(39) రాణించడంతో గుజరాత్ 20 ఓవర్లలో 174/9 స్కోరు చేసింది. శ్రీచరణి (4/31) నాలుగు వికెట్లు తీసింది.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM




## ఓటిటిలో వచ్చేసిన 'అన్నగారు వస్తారు'

కోలీవుడ్ టాలెంటెడ్ హీరో కార్తీ హీరోగా కృతి శెట్టి హీరోయిన్ గా దర్శకుడు నలన్ కుమారస్వామి తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ చిత్రమే 'అన్నగారు వస్తారు'. అయితే ఒరిజినల్ గా ఈ సినిమా 'వా వాథియర్' అంటూ తమిళ్ లో రీసెంట్ గానే విడుదల అయ్యింది. తెలుగులో కూడా థియేటర్స్ లోనే రిలీజ్ కావాల్సిన ఈ సినిమా పలు కారణాలు చేత థియేటర్స్ లో తెలుగు వెర్షన్ రాలేదు. యితే ఈ సినిమా ఫైనల్ గా ఓటిటిలో డైరెక్ట్ గా తెలుగు స్ట్రీమింగ్ కి వచ్చేసింది. ఈ సినిమాని అమెజాన్ ప్రైమ్ వీడియో సంస్థ సొంతం చేసుకోగా నేటి నుంచి ఒరిజినల్ తమిళ్ తో పాటుగా తెలుగు, ఇతర పాన్ ఇండియా భాషల్లో ఈ సినిమా రిలీజ్ కి వచ్చేసింది. ఇక ఒరిజినల్ గా అయితే కేవలం 2 వారాల్లోనే ఈ సినిమా వచ్చేయడం గమనార్హం. సో అప్పుడు ఈ సినిమా చూడని వారు ఇప్పుడు ప్రైమ్ వీడియోలో చూడొచ్చు. ఇక ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా స్టూడియో గ్రీన్ వారు నిర్మాణం వహించారు.

## నేనే విద్యాశాఖ మంత్రి అయితే..
# ఆ విద్యా సంస్థలు బంద్ చేస్తా



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యం నెరవేరలేదని, ప్రజల సమస్యలు అలాగే ఉండిపోయాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ పట్టణంలోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ. 8 కోట్ల వ్యయంతో పునర్నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కార్పొరేట్ విద్యా సంస్థలపై నిప్పులు చెరిగారు. సమాజంలో పేదరికం పోవాలన్నా, సమస్యలు తీరాలన్నా నాణ్యమైన విద్య ఒక్కటే మార్గమని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఏటా విద్యా రంగంపై వేల కోట్లు ఖర్చు చేస్తోందని, అయితే ఆ ఫలితాలు ఆశించిన స్థాయిలో అందడం లేదని పేర్కొన్నారు. తన కుమారుడు ప్రతీక్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన ఈ పాఠశాలను దేశానికే ఒక 'మోడల్ స్కూల్'గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఆధునిక హంగులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ బోర్డులు, క్రీడా ప్రాంగణాలతో నిర్మితమైన ఇటువంటి ప్రభుత్వ పాఠశాల దేశంలో మరెక్కడా ఉండదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రైవేటు విద్యా సంస్థల తీరుపై మంత్రి కోమటిరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'శ్రీచైతన్య, నారాయణ వంటి సంస్థలు విద్యా వ్యాపారం చేస్తూ దొంగలుగా మారాయి' అని ఆయన మండిపడ్డారు. అడ్మిషన్ల సీజన్ వస్తే ఆ ఫీజుల దోపిడీ చూస్తుంటే భయం వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు లక్షల ఫీజును రికమెండేషన్‌తో రెండు లక్షలకు తగ్గిస్తామని చెప్పడం పెద్ద మాయాజాలమని, అసలు ఆ సంస్థల ఫీజులే అత్యధికమని విమర్శించారు. చట్టప్రకారం ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలని ఉన్నా.. కార్పొరేట్ శక్తులు ఆ చట్టాలను తుంగలో తొక్కి సామాన్యుల రక్తాన్ని పీలుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో బీఈడీ, టెట్, డీఎస్సీ రాసిన మేధావులైన ఉపాధ్యాయులు ఉంటే.. ప్రైవేటు సంస్థల్లో అరకొర చదువులు చదివిన వారితో బోధన చేయిస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థలు కేవలం బట్టీ పద్ధతిని ప్రోత్సహిస్తున్నాయని, దీనివల్ల విద్యార్థుల్లో మార్కులు వస్తున్నా ఉద్యోగాలకు కావాల్సిన నైపుణ్యాలు ఉండటం లేదన్నారు. ఉన్నత చదువుల ఒత్తిడిని తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటానికి ఈ కార్పొరేట్ సంస్కృతే కారణమని అన్నారు. 'నాకు గనుక విద్యాశాఖ మంత్రిగా అవకాశం వస్తే.. ఈ కార్పొరేట్ దోపిడీ సంస్థలన్నింటినీ వెంటనే బంద్ చేయిస్తా' అని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

## అవినీతి కట్టడితో ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తున్నాం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



2026 పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి.. దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోంది. వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉంది' అని రాష్ట్రపతి వెల్లడించారు. దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. ఇంకా రాష్ట్రపతి తన ప్రసంగంలో ఏమన్నారంటే.. 'అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. GST స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది.

# తిరుమలలో ధనుష్



తమిళ స్టార్ హీరో ధనుష్ బుధవారం తెల్లవారుజామున కలియుగ దైవం తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు తన ఇద్దరు కుమారులు యాత్ర, లింగా కూడా ఉండటం విశేషం. ధనుష్ తన పిల్లలతో కలిసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోగా, దర్శనం అనంతరం ఆలయ పండితులు వారికి తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఎప్పటిలాగే తన సింప్లిసిటీని చాటుకున్న ధనుష్, పంచె కట్టుకుని సాంప్రదాయ దుస్తుల్లో తన కుమారులతో కలిసి నడుచుకుంటూ వెళ్తుండగా తీసిన వీడియోలు మరియు ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

అసత్య ప్రచారాలు నమ్మ వద్దు.. కేసీఆర్‌తోనే ప్రయాణం : మాజీ ఎమ్మెల్యే కందాల

పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో, వార్తా మాధ్యమాల్లో వస్తున్న వార్తలను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఖండించారు. ఉద్యమ సాధకుడు, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే బీఆర్ఎస్ పార్టీలో ప్రయాణం కొనసాగుతుందని వెల్లడించారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు ఇటువంటి పుకార్లను, ఊహాగానాలను నమ్మవద్దని కోరారు.

## బర్త్ డే బ్యూటీ
# దివ్య భారతి



గోట్ సినిమాతో తెలుగులో అడుగుపెట్టిన గ్లామరస్ బ్యూటీ దివ్య భారతి. ఈ సినిమాలో తన అందం, నటనతో కుర్రకారును కట్టిపడేసింది. ఓపక్క సినిమాలతో బిజీగా ఉంటూనే మరోపక్క సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటుంది ఈ బ్యూటీ. తాజాగా ఈ అమ్మడు తన లేటెస్ట్ ఫోటో షూట్ ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఎద అందాలను చూపిస్తూ దిగిన ఈ ఫోటోలు ట్రెండ్ అవుతున్నాయి. మీరు కూడా చూసేయండి.

# విహాన్ శతకం




ఐసీసీ అండర్-19 వన్డే ప్రపంచకప్‌లో ఓటమన్నదే లేకుండా ఆడుతున్న యువ భారత జట్టు జోరు కొనసాగించింది. సూపర్ సిక్స్ గ్రూప్ -2లో భాగంగా మంగళవారం బులవాయోలో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో భారత అండర్-19 జట్టు ఏకంగా 204 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టును చిత్తుచేసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. 50 ఓవర్లలో 352/8 పరుగుల భారీ స్కోరు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ విహాన్ మల్హోత్ర (107 బంతుల్లో 109 నాటౌట్, 7 ఫోర్లు) స్ఫూర్తిధాయక శతకంతో ఆకట్టుకోగా అభిగ్యాన్ (61), వైభవ్ సూర్యవంశీ (52) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఛేదనలో జింబాబ్వే 37.4 ఓవర్లలో 148 రన్స్‌కే చేతులెత్తేసింది. లిరోయ్ చివాల (62), బ్లిగ్నట్ (37) ఆ జట్టును ఆదుకున్నారు. సూపర్ సిక్స్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లో గెలిచిన భారత్.. తమ తదుపరి మ్యాచ్‌ను ఫిబ్రవరి 1న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఆడుతుంది.

## 'హే భగవాన్' టీజర్ విడుదల

వెన్నెల కిషోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య ఉండే ఎమోషన్‌తో పాటు ఆద్యంతం వినోదాన్ని పంచే ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 20, 2026న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఒక రహస్యమైన 'ఫ్యామిలీ బిజినెస్' చుట్టూ తిరిగే ఈ కథలో ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే ఆసక్తికర నిబంధనతో సాగే తండ్రీకొడుకుల ప్రయాణం హిలేరియస్‌గా ఉండబోతోందని టీజర్ చూస్తే అర్థమవుతోంది.




## జనసేన అధిష్టానం సీరియస్.. లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఎమ్మెల్యేపై విచారణకు కమిటీ



ఏపీలో సంచలనం కలిగించిన జనసేన ఎమ్మెల్యే లైంగిక వేధింపుల ఘటనపై జనసేన అధిష్టానం సీరియస్‌గా దృష్టిని సారించింది. పార్టీకి చెందిన రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గత కొన్ని నెలలుగా లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని ఆరోపణలు చేసింది. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ముగ్గురు సభ్యులతో విచారణ కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో టి.శివశంకర్, తంబళ్లపల్లి రమాదేవి, టి.సి వరుణ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కమిటీ ఎదుట ఎమ్మెల్యే శ్రీధర్ హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కమిటీ ఇచ్చే నివేదికను పరిశీలించిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని జనసేన స్పష్టం చేసింది. తుది నిర్ణయం వెలువడే వరకూ పార్టీ కార్యాక్రమాలకు దూరంగా ఉండాలని అధిష్టానం ఎమ్మెల్యేను ఆదేశించింది.



## సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందికి ఏఐతో పారదర్శక విధుల కేటాయింపు

నగర సీపీ సజ్జనర్, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందికి విధుల కేటాయింపులో పూర్తి పారదర్శకత కోసం 'జనరేటివ్ ఏఐ' విధానాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ విధానం మానవ ప్రమేయం లేకుండా సిబ్బంది సీనియారిటీ, ఆరోగ్యం, పనితీరు ఆధారంగా కంప్యూటర్ ద్వారా విధులను ఖరారు చేస్తుంది. సందేహాల నివృత్తికి ప్రత్యేక ఏఐ చాట్బాట్ను కూడా అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల పైరవీలకు తావులేకుండా నిమిషాల్లో డ్యూటీ ఆర్డర్లు జారీ అవుతాయని తెలిపారు.



## ఆదాయ లక్ష్యాలు అధిగమించేలా కృషి చేయాలి: కలెక్టర్

జిల్లాలో ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా శాఖలు తమ వార్షిక ఆదాయ లక్ష్యాలను వందశాతం సాధించి, మరింత అధిగమించే దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారీ ఆదాయ సాధన పురోగతిని పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.